జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
03-12-2024


## సోయా రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

మార్క్ ఫెడ్ ద్వారా సోయా కొనుగోల్లలో ఎదురవుతున్న సమస్యలను రైతులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.సాలురా మండలంలోని హుంస,మంధర్నా,కాజాపూర్ గ్రామాలకు చెందిన రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిశారు. హార్వెస్టర్ ద్వారా కోయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. మార్క్ ఫెడ్ అధికారులు సోయాను తిరస్కరిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ఫలితం లేకుండా పోయిందని కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ ను కలిసిన వారిలో హుంస సహకార సంఘం అధ్యక్షులు మంధర్నా రవి,వైస్ చైర్మన్ వినోద్ బాబా,సొసైటీ డైరెక్టర్లు కాజాపూర్ అశోక్,చింతం మైసయ్య,మూర్గే శంకర్, రైతులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకుడు ఓరుగంటి సత్యనారాయణకు ఘన నివాళి

**14 సంవత్సరాల తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక**

**గ్రామాల ప్రజలను తండాల ప్రజలను కంటతడి పెట్టించిన ఉద్యమ నాయకుడి మరణం**

**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**



తుంగతుర్తి నియోజకవర్గ ఉద్యమ నాయకుడు 14 సంవత్సరాల మలిదశ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన ఓరుగంట సత్యనారాయణ ఇక లేరు అనే వార్త తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలను కండతడి పెట్టించింది. ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి రిటైర్డ్ ఉద్యోగి అయిన సత్యనారాయణ తనకొచ్చే పెన్షన్తో ఇంట్లో కూర్చుని ప్రశాంతమైన జీవితాన్ని గడపొచ్చు కానీ ఒక టీచర్ గా ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే ముందు తరం బిడ్డల భవిష్యత్తు బాగుంటుందని ఆలోచనతో తెలంగాణ ఉద్యమం చురుకుగా పాల్గొన్నారు. ఉద్యమం స్టార్ట్ అయిన రోజు నుండి తన వయసుకు సంబంధం లేకుండా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని తెలంగాణ వస్తే మీ మన తలరాతలు మీ పిల్లల తలరాతలు మారుతాయి అని ప్రతి ఒక గ్రామానికి తండాకు వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తూ ఏ స్వార్థం లేకుండా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఈరోజు వరకు ప్రజల కొరకు ప్రజల సమస్యల కొరకు పోరాడే వ్యక్తి మా మధ్య లేకపోవడం బాధాకరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనం న్యూస్ ఛానల్ ఎండి రెంటాల కర్ణ కుమార్, ఎంబికే న్యూస్ ఛానల్ సీఈవో ముత్యాల బాలకృష్ణ, 999 న్యూస్ ఛానల్ రిపోర్టర్ షేక్ జానీ, టీ9 న్యూస్ ఛానల్ రిపోర్టర్ పెండెం శశిధర్, టైమ్స్ ఆఫ్ వార్త జిల్లా స్టాపర్ పోతరాజు వెంకన్న, జ్యోతి రిపోర్టర్ వంగాల వెంకన్న,గ్రేట్ తెలంగాణ ప్రెస్ రిపోర్టర్ యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగంటి సత్యనారాయణ పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఘన నివాళి



**టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఓరుగంటి సత్యనారాయణ అనారోగ్యంతో ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు సోమవారం వారి నివాసానికి విచ్చేసి వారి పార్థివ దేహానికి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే మందుల సామెల్ తో తెలంగాణ ఉద్యమంలో ఓరుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పెట్ల శంకర్, ,అన్నారం మాజీ సర్పంచ్ మిట్టగడుపుల అనోక్,కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,ముత్యాల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండల వాసి జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డుకి ఎంపిక...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలానికి చెందిన యువజన సంఘాల సమితి అధ్యక్షులు జి.రాజశేఖర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు.ఏఆర్పీ క్యాంపు గ్రామానికి చెందిన రాజశేఖర్ ఎడపల్లి మండల యువజన సంఘాల సమితి అధ్యక్షులుగా పలు సేవ కార్యక్రమాలు చేపట్టడంతో ఈఅవార్డు దక్కింది.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాహిత్యాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసం బహుజన సాహిత్య అకాడమి వారు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులకు,సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు, స్వచ్ఛంద సంస్థలకు ఈఅవార్డును అందచేస్తుంది.దీనిలో భాగంగా ఎడపల్లి మండలానికి చెందిన రాజశేఖర్ చేసిన సేవ కార్యక్రమాలకు ఈఅవార్డుకు ఎంపికయ్యారు.బీఎస్ఏ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం. గౌతమ్, రాష్ట్ర కోఆర్డినేటర్ హన్మండ్లు, విష్ణు,అవార్డు అందజేసిన వారిలో ఉన్నారు.

## కుళాయి నీటిలో పురుగులు.. ఆగ్రహంలో ప్రజలు...



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

గ్రామానికి పంపిణీ చేసే కుళాయి తాగునీటిలో పురుగులు,చెత్తా చెదారం వచ్చిన ఘటన ఎడపల్లి మండలంలో చోటుచేసుకుంది.సోమవారం ఎడపల్లి మండలం ఏఆర్పి క్యాంప్ గ్రామంలో తాగునీటి కుళాయిలో జలగలు, ఇతర కొన్ని పురుగులు,చెత్త చెదారం వచ్చాయని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...జలగలతో, చెత్త చెదారంతో వచ్చే నీటిని తాగి మేము అనారోగ్యం బారిన పడాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి సురక్షితమైన తాగునీటిని కుళాయిల ద్వారా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఎమ్మెల్సీ కవితను కలసిన బిఆరెస్ నాయకులు...

**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలానికి చెందిన పలువురు బిఆరెస్ నాయకులు సోమవారం హైదరాబాద్లోని ఎమ్మెల్సీ కవిత స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ మేరకు బీసీ కులగణనపై డెడికేషన్ కమిషన్ ను ఎమ్మెల్సీ కవిత కలవడంపై బిఆరెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్సీ కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.బీఆరెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్సీ కవితను కలిసిన వారిలో రవీందర్ గౌడ్, సురేష్ గౌడ్, గడ్డం శీను, నాగేందర్



రెడ్డి,మహేందర్ రెడ్డి,మహబూబ్,అల్తాఫ్,షేక్ అహ్మద్, సుమన్, కృష్ణ, సాయిలు, తదితరున్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీల గారడీతో 6 అబద్ధాలు 66 మోసాలు చేస్తుంది

**ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉంది..**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



కూకట్ పల్లీ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల గారడీతో 6 అబద్ధాలు 66 మోసాలు చేసిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అర్బన్ శాఖ వారి తరపున కూకట్ పల్లీ బిజెపి కార్యాలయంలో జిల్లా ఇంచార్జ్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో చార్జ్ షీట్ (ఆరోపణ పత్రం) విడుదల చేసిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనడం జరిగింది, అనంతరం వడ్డేపల్లి రాజేశ్వర్ మాట్లాడుతూ కూకట్ పల్లీ నియోజకవర్గంలోని ప్రజలు అనేక ప్రజా సమస్యలు ఎదుర్కొంటున్నారని మరి వాటిని పట్టించుకోకుండా ఈ ప్రభుత్వం విజయోత్సవాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని, రాష్ట్రంలో మారింది పాలకులు మాత్రమే పాలన కాదని, గత ప్రభుత్వ తీరులోనే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని వారు తెలియజేశారు, ఈ ప్రెస్ మీట్ లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు,అర్షణపల్లి సూర్యరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు శ్రీధర్, శివరాత్రి దామోదర్, కూకట్ పల్లీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సుధారవి, మహిళా మోర్చా నాయకులు సద్గుణ రెడ్డి, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు , నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## జెఎన్‌టియూహెచ్ యూనివర్సిటీలో ఆల్ ఇండియా అథ్లెటిక్స్ మెన్ అండ్ ఉమెన్ జట్లు ఎంపిక

**ఎంపికైన క్రీడాకారులను అభినందించిన ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్..**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకింపేటలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ అథ్లెటిక్స్ మెన్ అండ్ ఉమెన్ జెట్లను సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్ ఎన్ఎస్ దిలీప్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సెలక్షన్ ట్రావెల్స్ లో చీఫ్ సెలెక్టర్ గా అథ్లెటిక్స్ కోచ్ రతన్ బోస్ ఇతర అసిస్టెంట్ కోచ్‌లు వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొనడం జరిగింది. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 26 నుండి 30వ తేదీ వరకు కలింగ ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ భువనేశ్వర్ ఒడిశాలో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌లో జెఎన్‌టియూ మెన్ అండ్ ఉమెన్ జెట్లు పాల్గొననున్నట్లు దిలీప్ తెలిపారు. వివిధ కళాశాల నుండి దాదాపు 70 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల విద్యార్థికి లాప్టాప్ అందజేసిన భారత వికాస్ పరిషత్

**నిరుపేద కుటుంబానికి చెందిన హర్షితకు ఉన్నత విద్యలో తోడ్పాటుగా ట్యాబ్ ను అందజేయడం అభినందనీయం : ప్రిన్సిపాల్ సదానందం**

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ లో ఈరోజు భారత్ వికాస్ పరిషత్ మహబూబాబాద్ శాఖ ఆధ్వర్యంలో కళాశాల పూర్వ విద్యార్థిని పి. హర్షితకు ఉచితంగా ల్యాప్టాప్ ను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి భారత్ వికాస్ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, వివి నాగేందర్ నేషనల్ కన్వీనర్, ప్రభాకర్ రెడ్డి స్టేట్ కన్వీనర్, జయప్రకాష్ లోయ పాల్గొని కళాశాల విద్యార్థిని హర్షితకు లాప్టాప్ ను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎంసెట్లో20000 ర్యాంకు సాధించి గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ లో ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన హర్షితకు ఉన్నత విద్యలో తోడ్పాటుగా ట్యాబ్ ను అందజేయడం అభినందనీయమని, భారత్ వికాస్ పరిషత్ మహబూబాబాద్ జిల్లా శాఖ సేవలకు కళాశాల విద్యార్థులు రుణపడి ఉంటారని, రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది విద్యార్థులకు టాబులను అందజేయడం గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులు చక్కని క్రమశిక్షణ చదువులో రాణించాలని పేదరికం ఎప్పుడూ చదువుకు ఆటంకం కాదని సేవా సంస్థలు వారికి వెన్నంటే సహకరిస్తూనే ఉంటాయని గుర్తు చేశారు. వికాస పరిషత్ బాధ్యులు నాగరాజు, నాగేందర్, ప్రభాకర్ రెడ్డి, జయప్రకాశ్ లోయ, విశ్వనాథం, ఆవుల శ్రీనివాస్, పూనంచంద్ మాల్పాని మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉన్నతమైన ర్యాంకులను సాధిస్తే ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింతగా కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం హర్షితకు ఘన సన్మానం నిర్వహించారు.

## ఆదిలాబాద్ జట్టుకు స్టేట్ లెవెల్ హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్

**రన్నర్ అప్ గా మహబూబ్నగర్, తృతీయ స్థానంలో వరంగల్ జట్టు**

**ముఖ్యఅతిథిగా హాజరై ట్రోఫీలు బహుకరించిన సాట్స్ చైర్మన్ శివసేన రెడ్డి**



టోర్నీ ఛాంపియన్షిప్ ట్రోఫీని అందుకుంటున్న అదిలాబాద్ జిల్లా జట్టు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో అదిలాబాద్ జిల్లా జట్టు ఛాంపియన్షిప్ ట్రోఫీ ని కైవసం చేసుకుంది. గత మూడు రోజులుగా ఆర్మూర్ లోని జావిద్ భాయ్ మినీ స్టేడియంలో నిర్వహించిన 46వ జూనియర్ మహిళ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం పది జిల్లాల జట్లు పాల్గొన్నాయి. ఇందులో భాగంగా వరుస విజయాలతో దూసుకెళ్లిన ఆదిలాబాద్ జిల్లా జట్టు అగ్రస్థానంలో నిలిచి ఛాంపియన్షిప్ ట్రోఫీని సొంతం చేసుకుంది. అదేవిధంగా పోరాడి ఓడిన మహబూబ్నగర్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించగా వరంగల్ జిల్లా జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. అదేవిధంగా ప్రోత్సాహక బహుమతిగా రంగారెడ్డి జిల్లా జట్టును నాలుగవ స్థానంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర క్రీడ రాధికార సంస్థ చైర్మన్ కే. శివసేనారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు బహుకరించారు. తెలంగాణ హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ చైర్పర్సన్ వన్నెల దేవి లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్, అర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, కౌన్సిలర్ ఫయాజ్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు తుమ్మల విద్యాసాగర్ రెడ్డి, హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, కోశాధికారి గాటాడి రాజేష్, హవార్డ్ పార్క్ కరస్పాండెంట్ బాబురావు, జిల్లా హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, వ్యాయామ ఉపాధ్యాయులు సునీత, నాగేష్, గంగాధర్, నాగేష్, నరేందర్, మాధురి, సురేష్, చిన్నయ్య, సంతోష్ ఠాగూర్, రవి కాంత్ పాల్గొన్నారు.



రన్నర్ అప్ ట్రోఫీని అందుకుంటున్న మహబూబ్నగర్ జట్టు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
03-12-2024



# అట్టహాసంగా ఆరోగ్య ఉత్సవాలు

## నర్సింగ్ కళాశాలలు, మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను వర్చువల్ ద్వారా ప్రారంభించిన సీ.ఎం

### ఆరోగ్య తెలంగాణ సాధనే లక్ష్యమని వెల్లడి

### పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి






రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్య ఉత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. బోధన్ శాసన సభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు హాజరవగా ఆయా జిల్లాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలను, మైత్రి ట్రాన్స్ క్లినిక్ లను హైదరాబాద్ నుంచి మంత్రులు దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేంనరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తూ తదితరులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. స్థానికంగా నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జ్యోతి ప్రజ్వలన చేసి ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నియామకం చేసిన 442 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు, 24 మంది ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు.

### ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా వైద్య రంగానికి ప్రాధాన్యత..

రాష్ట్రాన్ని ఆరోగ్యవంతమైన తెలంగాణ సమాజంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వైద్య రంగానికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగానే 7800 మంది నర్సింగ్ ఆఫీసర్లను ఇప్పటికే నియమించగా, తాజాగా అసిస్టెంట్ సర్జన్ ల ఖాళీలను భర్తీ చేశామన్నారు. త్వరలోనే వైద్యారోగ్య శాఖలో మరో 6496 ఖాళీలు భర్తీ కానున్నాయని వివరించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన 10 నెలల వ్యవధిలోనే 55 వేల ఉద్యోగ నియామకాలు జరిపి సరికొత్త చరిత్రను లిఖించడం జరిగిందన్నారు. ఒక్క వైద్య శాఖలోనే ఏడాది కాలంలోనే 14 వేల ఉద్యోగాలను, డీఎస్సీ ద్వారా 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకాలు చేశామన్నారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా వసతి, సదుపాయాలను పెంపొందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ దిశగా నూతనంగా 16 నర్సింగ్ కళాశాలను నెలకొల్పామని, 104, 108 అంబులెన్సు సేవలను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింతగా అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. అధికారం చేపట్టిన 48 గంటల వ్యవధిలోనే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. నిరుద్యోగ యువత ఆశయాలకు అనుగుణంగా నియామకాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ ఆయా శాఖలలో ఖాళీలను భర్తీ చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, ఎలాంటి ఆక్షేపణలు తావులేకుండా పకడ్బందీగా గ్రూప్ ఎగ్జామ్స్ నిర్వహించి ఉద్యోగ నియామకాలు జరుపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను పునరావాస కేంద్రంగా మార్చారని, తమ ప్రభుత్వం రిటైర్డ్ డీజీపీ, సీనియర్ ఐ.ఏ.ఎస్ లను కమిషన్ చైర్మన్ లుగా నియమించి పనితీరులో సమూల మార్పులు తెచ్చిందన్నారు. విశ్వ విద్యాలయాలకు ఉపకులపతులను నియమించడంతో పాటు బోధన, బోధనేతర ఖాళీల భర్తీకి చర్యలు చేపడుతోందన్నారు. ప్రభుత్వ ఖజానాపై ఎనలేని ఆర్థిక భారం పడుతున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 లకే వంట గ్యాస్ సిలిండర్, పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేశామని, తద్వారా రాష్ట్రంలో 25 లక్షల రైతు కుటుంబాలకు రుణమాఫీ ద్వారా 21 వేల కోట్ల రూపాయల లబ్ది చేకూరిందన్నారు. సంక్రాంతి పండుగ తరువాత రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. వసతి గృహాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్ల విద్యార్థులతో పాటు పేద ప్రజలకు కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నెలనెలా సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున రాష్ట్రంలోని రైతులు సన్న ధాన్యాన్ని సాగు చేయాలని పిలుపునిచ్చారు. సన్న ధాన్యానికి ఇకముందు కూడా క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ను అందిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా అట్టహాసంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగానే డిసెంబర్ 9న రాష్ట్ర సచివాలయం ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న తమ ప్రభుత్వానికి ప్రజలు అండదండగా నిలుస్తూ కాపాడుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.. ప్రజావాణికి 80 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 80 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సహాయ కలెక్టర్ (యూ.టీ) సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, ఇంచార్జ్ డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఏ.సీ.పీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణలో 7న ఆటోల బంద్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 7న ఆటోల బంద్‌కు పిలుపునిచ్చారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమస్యలకు పరిష్కారం చూపాలని బంద్ తోపాటు ఇందిరాపార్క్ వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు %ూ×ుఖజ% నేతలు తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు, మీటర్ ఛార్జీల పెంపు, కొత్త పర్మిట్లు, థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ బీమా రూ.10 లక్షలకు పెంపు, డ్రైవర్లకు ఏటా రూ.12 వేలా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మెడలిస్టులకు ప్రశంసలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో మెడల్స్ సాధించిన జిల్లా అథ్లెట్ లను తెలంగాణ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యతలు ప్రశంసించారు. నిజామాబాద్ జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో భాగంగా రాష్ట్ర సంఘం బాధ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా ఇటీవల అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యుత్ శాఖ ఉద్యోగులైన వాగ్మారే దినేష్, అశీలి గోపి లను తెలంగాణ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు, ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రభు కుమార్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరైన నిజామాబాద్ ఏఆర్ ఏసిపి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శీను నాయక్, గోపిరెడ్డి, నిర్వాహన కార్యదర్శి కె. వి. కిరణ్ కుమార్, కోశాధికారి నీతారెడ్డి నిర్వాహన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాలినగాయాలతో చికిత్స పొందుతూ మహిళ మృతి





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

కాలినగాయాలతో చికిత్సపొందుతూ మహిళ మృతి చెందినఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎఎస్ఐ కె. గంగాధర్ తెలిపినప్రకారం వివరాలు ఇలావున్నాయి. మాక్లూర్ కేంద్రానికి చెందిన మచ్చర్ల భోజమ్మ 58 సం వయస్సు గల మహిళ, 26-11-2024 బుధవారం ఉదయం 4-30 ని కు చలిమంట కాగుచుండగా, ప్రమాదవషత్తు చిరకొంగుకు మంటలంటుకొని గాయాలు కాగా భోజమ్మను చికిత్స నిమిత్తం నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చిక్తిత్స పొంది 1-12-2024 నాడు మాక్లూర్లో ఇంటికి తీసుకురాగా, రాత్రి గం 9- 30 నిలకు మృతి చెందింది. మృతురాలి కోడలు లత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం నిజామాబాద్ ప్రభుత్వాసువత్రికి తరకించినట్లు, మాక్లూర్ ఎ ఎస్ ఐ గంగాధర్ తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఊరుకోం

### కేసీఆర్ ఒక వేగుచుక్క.. మొక్క కాదు పీకేయడానికి..

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

### ఎమ్మెల్సీ కవిత నివాసంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### పాల్గొన్న జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునే ప్రసక్తే లేదని భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నివాసంలో కోరుట్ల నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ముఖ్యమంత్రి, మంత్రులు అదే పనిగా తిట్ల పరిపాలన చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మొక్క అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదం అని దానికి దీటుగా స్పందించిన కవిత.. కేసీఆర్ మొక్క కాదు పీకేయడానికి... కేసీఆర్ ఒక వేగుచుక్క అని ఘాటుగా బదులిచ్చారు. రేవంత్ రెడ్డి గురువులకే చుక్కలు చూపించి తెలంగాణ సాధించిన శక్తి కేసీఆర్ అని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో నిధులు వరదలయ్యి పారేవి కానీ ఇప్పుడు రాష్ట్రంలో తిట్లు పారుతున్నాయని ఎత్తిపట్టారు. ఇందులో భాగంగా ఎమ్మెల్సీ కవితను క అఖిల భారత పద్మశాలి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కులగణనపై బీసీ డెడికేటెడ్ కమిషన్ కు నివేదిక అందించినందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు నాయకులు ధన్యవాదాలు తెలిపారు. చేనేతలకు జరుగుతున్న అన్యాయంపై కవిత స్పందిస్తూ బ్రిటీష్ పాలనలో కూడా లేని చేనేతపై పన్నును ప్రధాని మోదీ జీఎస్టీని విధించడం దౌర్భాగ్యం అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ తరఫున చేనేతపై జీఎస్టీని రీయింబర్స్ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక హామీని విస్మరించడం శోచనీయం అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చేనేతపై కేంద్రం విధిస్తున్న జీఎస్టీని రియింబర్స్ చేయాలని డిమాండ్ చేశారు.

# భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తాం

### ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలనే పార్టీలకు బుద్ధి చెప్తామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ గైని గంగారాం అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గైని గంగారాం మాట్లాడుతూ.. డిసెంబర్ 1న సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్ లో నిర్వహించిన మాల సింహ గర్జన విజయవంతం అయినందుకు గాను సహకరించి కష్టపడిన మాల సోదర సోదరీమణులకు, ప్రతి గ్రామం నుంచి స్వచ్ఛందంగా వాహనాలు ఆహారం సమకూర్చుకొని విచ్చేసిన మాల బంధువులందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సికింద్రాబాద్ కు విచ్చేసి మాలల సత్తా చూపించినందుకు మాల కార్యకర్తలు, కర్షకులకు కార్మికులకు ఉద్యోగులకు ఉపాధ్యాయులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. వీరి సహాయ సహకారాలు మర్చిపోలేమన్నారు. సింహ గర్జనకు బస్సులు ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యాలకు స్థానిక ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ఆర్టికల్ 341 వ్యతిరేకమని నిరసిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం కోర్టు ద్వారా మాల మాదిగలను విడదీసి రిజర్వేషన్లను రద్దు చేయాలని చేసే కుట్రను తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో రిజర్వేషన్లు రూపుమాపాలని పార్టీలకు, నాయకులకు బుద్ధి చెప్తామన్నారు. అంబేద్కర్ ఆశయాల కోసం మాల మహానాడు పివి రావు మార్గదర్శకముగా తీసుకొని వర్గీకరణ ఎట్టి పరిస్థితుల్లో కానివ్వమన్నారు. ఎం అర్ పి ఎస్ నాయకులు ఆదివారం మాల నాయకులను, మాల ఎమ్మెల్యే లైన గడ్డం వివేక్, నాగరాజుల దిష్టిబొమ్మలను తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. భవిష్యత్తులో మా నాయకుల రాజీనామాలకు డిమాండ్ చేసిన దానిని ఖండిస్తూ మాదిగ ఎమ్మెల్యే నాయకుల రాజీనామాలకు మేము డిమాండ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మాదిగలు చేస్తున్న అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు నీరడి లక్ష్మణ్, కేశ్ పల్లి రవి, భీం రావ్ గైక్వాడ్, కోర్టు లక్ష్మణ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సక్కి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సిద్ధం రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సక్కి ప్రభంజన్, నగర అధ్యక్షుడు సక్కి చంద్రశేఖర్, సుంకరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జట్టును ఛాంపియన్ గా నిలపాలి

### సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ నళిని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



రాష్ట్రస్థాయిలో టోర్నమెంట్లో పాల్గొననున్న జిల్లా జట్టును ఛాంపియన్ గా నిలపాలని శుద్ధపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ తీగుళ్ల నళిని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా సాఫ్ట్ బాల్ ఉమ్మడి జిల్లా బాలికల జట్టు సన్నద్ధ శిక్షణ శిబిరానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సుద్ధపల్లి క్రీడామైదానంలో స్కూల్ గేమ్స్ అండర్ -17 ఉమ్మడి జిల్లా బాలికల జట్టు శిక్షణ శిబిరంలో క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 7 నుంచి 9 వరకు జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర) ఆర్మూర్ పాఠశాల క్రీడా విధానంలో జరిగే రాష్ట్ర పోటీలను జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి బొజ్జ మల్లేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ సాఫ్ట్ బాల్ క్రీడలో జిల్లా నుంచి జాతీయ అంతర్జాతీయ పోటీలలో క్రీడాకారులు రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులు భారత జట్టుకు రాణించేలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్, జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జోష్న, శ్రీలత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ లు మౌనిక, నరేష్ పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-12-2024)A_times of varha main (13-2).qxd 12/3/2024 9:39 AM Page 4





# ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజులకు మాదిగలపై ఎందుకింత అక్కసు

**అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల్లో చిచ్చు పెడితే ఊరుకునేది లేదు**

**సుప్రీం కోర్ట్ తీర్పును ఉల్లంఘించి వ్యాఖ్యలు చేయడం తగదు**

**మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీయాలనుకుంటే చరిత్ర హీనులుగా మిగులుతారు**

**ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదు**

**వివేక్, నాగరాజు ఏ కులానికి చెందిన వారో ప్రజలకు తెలపాలి**

**వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎస్సి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



మాదిగల పై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, కేఆర్ నాగరాజు లకు అక్కసు ఎందుకని, మాదిగలను అణచి వేసే పనిలో ఈ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాదిగలలోనే గ్రూపులను ప్రోత్సాహిస్తూ మాదిగలలో చీలికలు తెచ్చే పని చేస్తున్నారని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆరోపించారు. సోమవారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ... కొంతమంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు మాల సామాజిక వర్గం పేరుతో దళితులలో, మాదిగలలో చీలికలు తెచ్చే విధంగా కుట్రలు పన్నారని ఆ కుట్రలో భాగంగానే మాలల సింహ గర్జన పేరుతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఇష్టా రీతిన మాట్లాడరని అన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం రాష్ట్రంలో మాదిగలకు ఎస్సీ వర్గీకరణ కావాల్సిందేనని, కొంతమంది మాలలు కానీ ఎమ్మెల్యేలు కులం ఏంటి అనేది కూడా తెలియని ఎమ్మెల్యేలు తమ స్వలాభం కోసం, మంత్రి పదవి దక్కించుకోవాలనే దురుద్దేశంతో ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. మాల ఎమ్మెల్యేలు అని చెప్పుకుంటూ తిరిగే ఎమ్మెల్యేలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటే వారి నియోజకవర్గంలో తిరగలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. మాలలు స్వశక్తి పై ఎదిగారని, ఎవరి అభివృద్ధిని మాలలు అడ్డుకోవడం లేదు అంటూ ప్రగల్బాలు పలుకుతున్న నేతలు తమ కులం ఏంటో వారు తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని దిక్కరించి, మాదిగల పట్ల వివక్ష చూపుతున్న ఎమ్మెల్యేలు వివేక్, నాగరాజు, వినోద్, సత్యం, వంశీకృష్ణ ఇతర ఎమ్మెల్యేలపై ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకొని ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి సత్వరమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్ర స్థాయి పోటీలలో ఎంజేపి ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు




టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

అక్టోబర్ 23 నుండి 29వ తేదీ వరకు జనగామ జిల్లాలోని స్టేషన్ ఘనపూర్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి మహాత్మ జ్యోతి బాపులే అంతర్ పాఠశాలలో అండర్ 14, 17, 19 ఇయర్స్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, టెన్నికైట్, అథ్లెటిక్స్‌క్రీడలు జరిగాయి. ఈ పోటీలలో 18 స్కూళ్ల నుండి దాదాపుగా 600 ల మంది క్రీడాకారులుపాల్గొన్నారు. అందులో భాగంగా మహాత్మ జ్యోతి బాపూలే ఐనవోలు బాలుర పాఠశాల నుండి అండర్ 17 కబడ్డీ పోటీలో పి.సిద్దు 9వ తరగతి, బి.తులసి రామ్ 10వ తరగతి, అండర్ 17 వాలీబాల్ లో అభినేష్ 10వ తరగతి, అండర్ 14 కబడ్డీ క్రీడలో రాకేష్ 8వ తరగతి, అండర్ 14 ఖోఖో లో వి.హేమంత్ 8వ తరగతి, బి.కార్తీక్ 8వ తరగతి, 200మీటర్లు రన్నింగ్ పోటీలో బి.కార్తీక్ 8వ తరగతి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 3వ తేదీ నుండి 6 వ తేది వరకు తుర్కపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. వీరిని ఐనవోలు బాలుర పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత, ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ని అభినందించారు.

## మా గ్రామానికి కంకర క్రషర్లు వద్దు నల్తూరు గ్రామస్తులు

**క్రషర్ల అనుమతి ఇవ్వొద్దంటూ కలెక్టర్ రేట్ వద్ద ధర్నా..**

**ఏవో పరమేశంకి వినతి పత్రం అందజేత..**

**పల్లె పర్యావరణాన్ని కాపాడండి.. మాజీ సర్పంచ్ జనార్ధన్..**

టైమ్స్ ఆఫ్ వార్త - సంగారెడ్డి:







సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం నల్తూరు గ్రామంలో నూతనంగా కంకర క్రషర్లు నిర్మిస్తున్నారంటూ నల్తూరు గ్రామస్తులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అందుబాటులో లేనందున మా గ్రామంలో క్రషర్ అనుమతులు ఇవ్వొద్దంటూ ఏవో పరమేశంకి, మైనింగ్ శాఖ అధికారులకు ఎలాంటి అను మతులు ఇవ్వవద్దంటూ గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడు తూ ఇష్టానుసారంగా కంకర క్వారీ క్రషర్ లకు అనుమతులు పొంది పల్లె పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారంటూ, గత మూడు రోజులుగా క్రషర్ పనులు జరుగుతున్నాయంటూ తెలియగా వెంటనే పనులను ఆపాలని గ్రామపంచాయతీ సభలో ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నట్టు గ్రామస్తులు తెలిపారు. చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి కంకర క్వారీలతో చాలా ఇబ్బంది పడుతున్నామంటూ చెరువులు, కుంటలు, పాడి పంటలు జంతువులు, పశువులు అన్నిటి పైన తీవ్ర ప్రభావాన్ని ఈ కంకర క్రషర్లు చూపిస్తున్నాయంటూ వెల్లడించారు. మా గ్రామానికి కంకర క్రషర్ల అనుమతులు ఇవ్వవద్దంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నక్కిర్తి జనార్ధన్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ ఆర్మూర్ యూనిట్ నూతన కార్యవర్గం ఏర్పాటు

**అధ్యక్ష కార్యదర్శులుగా శశికాంత్ రెడ్డి, విశాల్**

**ముఖ్యఅతిథిగా హాజరై అభినందించిన జిల్లా అధ్యక్షుడు సుమన్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టీఎన్జీవోస్ ఆర్మూర్ యూనిట్ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. టిఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ఎస్. ఎమ్. హుస్సేని ఆదేశానుసారం టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ ఆధ్వర్యంలో యూనిట్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఈ కార్యక్రమం జరిగింది. అధ్యక్షుడు షికారి రాజు, యూనిట్ కార్యదర్శి గోవర్ధన స్వామి అధ్యక్షతన టీఎన్జీవో జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అత్యవసర కార్యవర్గ సమావేశానికి టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. యూనిట్ ఈ సందర్భంగా నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పాల్గొని ఉద్యోగుల సమస్యలపై, ఇతరత్రా విషయాలపై తీర్మానాలు చేశారు. అనంతరం ఇటీవలే సాదరణ బదిలీల్లో ఇతర జిల్లాలకు బదిలీపై వెళ్లినందున ఖాళీలు ఏర్పడ్డ అధ్యక్ష కార్యదర్శులు ఇతరత్రా పదవులకు గాను యూనిట్ నూతన కార్యవర్గాన్ని కో ఆప్షన్ పద్ధతిలో ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా కుంట శశికాంత్ రెడ్డి (వ్యవసాయ శాఖ), యూనిట్ కార్యదర్శిగా న్యాల కంటి విశాల్ (ట్రెజరీ శాఖ) ను, సహాధ్యక్షులుగా లయన్ శేఖర్ ( మున్సిపల్ శాఖ), కోశాధికారిగా కస్తూరి శ్రీనివాస్ (నీటిపారుదల శాఖ) లను నూతన కార్యవర్గంలో ఎన్నుకున్నారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ మాట్లాడుతూ సభ్యులందరూ ఏకవాక్య తీర్మానంతో యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను కో ఆప్షన్ పద్ధతిన ఎన్నికకు సహకరించినందుకు ప్రతి సభ్యుడికి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు సంఘటితంగా ఉద్యోగుల సమస్యలపై పోరాడి, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ పూర్వధ్యక్ష, కార్యదర్శులు షికారి రాజు, గోవర్ధన్ స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆర్మూర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.